# వేగుచుక్క

VC NEWS

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ అక్టోబర్ 25 శుక్రవారం 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 98

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## ఫిరాయింపులను ప్రోత్సహించడం ఆశ్చర్యం

**రాహుల్ ఆలోచనలకు భిన్నంగా రాష్ట్ర కాంగ్రెస్**

**ఫిరాయించిన వారికే ప్రత్యేక గుర్తింపు**

**పోచారం శ్రీనివాసరెడ్డికి సలహాదారు పదవా**

**ఏఐసిసికి రాసిన లేఖలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవేదన**



కేసీఆర్‌పై పోటీ చేయమంటే చేశానన్నారు. నన్ను ప్రతిపక్షాలు ఏకాకిని చేసి హేళన చేసినా తట్టుకొని నిలబడ్డాను. పార్టీ అధిష్ఠానం నా గౌరవాన్ని కాపాడతానని నోటిమాటగా చెప్పింది. పార్టీ ఫిరాయింపులకు ముఠా నాయకుడు ఉన్నాడు. పార్టీ ఫిరాయింపులకు ముఠా నాయకుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి. పది మంది ఎమ్మెల్యేలు లేకపోతే ప్రభుత్వం కొనసాగాదా.. రాహుల్ ఏం చెప్తున్నాడు. మనం ఏం చేస్తున్నాం.

హైదరాబాద్: కేసీఆర్‌లాగే కాంగ్రెస్.. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం పట్ల ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారని అంటూ ఏఐసిసికి రాసిన లేఖలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనలకు భిన్నంగా పార్టీ నడుస్తోందని తెలిపారు. పార్టీ ఫిరాయించిన వారికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వబడుతుందనే అభిప్రాయాన్ని కల్గించే విధంగా పార్టీ వ్యవహారం ఉన్నట్లు పేర్కొన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలతో పోచారం

మిగతా 2లో



# ఉద్యోగుల సమస్యలపై ఉపసంఘం

- చైర్మన్‌గా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- డీఏలపై నేటి సాయంత్రంలోపు స్పష్టత ఇస్తాం
- ఆర్థికపరమైన సమస్యల్ని మార్చి నెల తర్వాత పరిష్కరిస్తాం
- 317 జీవోపై నివేదికను బహిర్గతం చేస్తాం...
- క్యాబినెట్‌లో చర్చిస్తాం
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదు... సహకరించాలి
- సంఘాల నాయకుల్ని జైల్లో పెట్టే సంస్కృతి మాది కాదు
- ఐకాస నేతల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2లో

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి టీఎన్‌జీవో తరఫున వినతిపత్రం సమర్పిస్తున్న నేతలు జగదీశ్వర్, ముజీబ్. చిత్రంలో శ్రీనివాసరావు, రవీందర్‌రెడ్డి తదితరులుఉద్యోగుల విలువను కాపాడతాం. మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ సమావేశమే దానికి తొలిమెట్టు. ఆర్థికపరమైన సమస్యలను మార్చి నెల తర్వాత పరిష్కరిస్తాం. ఆర్థికేతర సమస్యలను ఒక్కోటి పరిష్కరించుకుంటూ వస్తాం. దీపావళి తర్వాత శాఖల వారీగా మంత్రివర్గ ఉపసంఘం సమావేశమవుతుంది. ప్రతిరోజూ రెండు శాఖలపై చర్చించి వీలైనంత త్వరగా నివేదిక అందజేస్తుంది.

-సీఎం రేవంత్‌రెడ్డి



2లో..

## కాంగ్రెస్‌కు ఎటిఎంలా మూసీ సుందరీకరణ

**మూసీ బాధితులకు మద్దతుగా**

**నేడు బిజెపి ధర్నా**

**కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి**



2లో..

## నల్ల వెంకటేశ్వర్లకు ఘోష్ కమిషన్ ప్రశ్నలు

**డిపిఆర్ మార్పుపై నిజాలు ఆరా**



2లో..

## తెలంగాణలోనే సొంతంగా సీడ్ గార్డెన్

**మలేషియా పర్యటనలో మంత్రి తుమ్మల**

## సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్

**రూ.358 కోట్ల విడుదల కు సింగరేణికి భట్టి ఆదేశం**

**గతం కన్నా 50 కోట్లు అదనమని వెల్లడి**



హైదరాబాద్:దీపావళి కానుకగా సింగరేణి కార్మికులకు బోనస్‌ను శుక్రవారమే చెల్లిస్తున్నామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సచివాలయంలో ప్రకటించారు. దీని కోసం సింగరేణి సంస్థ రూ.358 కోట్లను విడుదల చేయాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్‌ను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో సింగరేణిపై జరిగిన సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి ఆదేశాలు జారీ చేశారు. గత ఏడాది చెల్లించిన దీపావళి బోనస్ కన్నా ఇది రూ.50 కోట్లు అధికం కావడం విశేషం. శుక్రవారం మధ్యాహ్నం సమయానికి దీపావళి బోనస్‌ను కార్మికుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. దీపావళి బోనస్ కింద ఒక్కొక్క కార్మికుడు రూ.93,750లు అందుకోనున్నారు. సంస్థలో పనిచేస్తున్న దాదాపు 40,000 మంది కార్మికులకు ఈ బోనస్ అందనుంది. బొగ్గు పరిశ్రమ కోసం జేబీసీసీఐ విధానాల్లో భాగంగా కంపెనీలు సాధించిన ఉత్పత్తి పరిమాణం ఆధారంగా కార్మికుల శ్రమకు ప్రోత్సాహకంగా ఈ బోనస్‌ను చెల్లించే పద్ధతి గత కొన్నేళ్లుగా అమలులో ఉంది. ఈ ఏడాది కూడా కోల్ ఇండియా స్థాయిలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా దీపావళి పండుగకు ముందే చెల్లింపులు జరిగేలా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలిచ్చారు. ఇటీవలే సింగరేణి ఉద్యోగులందరికీ 33 శాతం లాభాల వాటా కింద రూ.796 కోట్లను కంపెనీ పంపిణీ చేసిందని సింగరేణి సీఎండీ తెలిపారు.

## విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదన సరికాదు

**ప్రజలపై భారం మోపే ఆలోచన మానాలి**

**చిన్నతరహా పరిశ్రమలకు గుదిబండ కారాదు**

**ఇఆర్‌సి ముందు ఎమ్మెల్యే వేముల వాదన**

**జీవన్ రెడ్డి వ్యాఖ్యలను స్వాగతించిన వేముల**

**ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటేయాలని డిమాండ్**



2లో..



# ప్రజలు, రైతుల కోసం జైలుకు వెళ్లడానికి సిద్ధమే

- ఒకటి రెండేల్లు జైలులో ఉండడానికి వెనకాడం
- కాంగ్రెస్ చీటింగ్‌పై అందరూ కలసికేసులు పెట్టాలి
- రైతుబంధు, రుణమాఫీ చేయనందుకు నిలదీయాలి
- ఆదిలాబాద్ సభలో పార్టీ శ్రేణులకు కెటిఆర్ పిలుపు

ఆదిలాబాద్: ఈ రాష్ట్ర ప్రజలు, రైతుల సంక్షేమం కోసం జైలుకు పోవడానికి కూడా రెడీగా ఉన్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జైలుకు పోవడానికి రెడీ.. ప్రజలు, రైతుల కోసం ఒకట్రెండు ఏండ్లు జైల్లో ఉండేందుకు సిద్ధం. ఎవనీ అయ్యకు భయపడేది లేదు. తప్పకుండా కాంగ్రెస్‌ను ఉరికించి కొట్టే రోజులు దగ్గర పడ్డాయి. అసలు చీటింగ్ కేసులు ఎవరి మీద పెట్టాలి.. తులం బంగారం ఇస్తామని చెప్పి మోసం చేసిన ఈ చార్ సౌ బీస్‌గాని మీద కేసులు పెట్టాలి. రైతుబంధు ఎగ్గొట్టి, రుణమాఫీ చేయనందుకు రైతులు కేసులు పెట్టాలి. 2 లక్షల ఉద్యోగాలని చెప్పి.. ఇప్పటి వరకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వనందుకు యువత కేసులు పెట్టాలి. ఇలా అన్ని వర్గాలు పోలీసు స్టేషన్ల ముందు లైన్లు కట్టి చీటింగ్ కేసు పెడితే ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా ఈ రాష్ట్రంలో మిగలడు అని కేటీఆర్ తెలిపారు. తప్పకుండా కాంగ్రెస్ పార్టీ నేతలను ఉరికించి కొట్టే రోజులు దగ్గర పడ్డాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని రామ్‌లీలా మైదానంలో ఏర్పాటు చేసిన రైతన్నల ధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాద్ నుంచి ఉదయం ఏడున్నరకు వెళ్లినం.. కానీ కాంగ్రెస్ పాలన ఎట్ల ఉందంటే.. అన్ని పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. మేడ్చల్ వద్దనే 45 నిమిషాలు పట్టింది. ఇక డిచ్‌పల్లి వద్ద కొందరు మహిళలు రోడ్డుకు అడ్డంగా కూర్చుని ధర్నా చేస్తున్నారు. ఏం కష్టమొచ్చింది అని దిగాను. వాళ్లు పోలీసోళ్ల భార్యలు. వన్ పోలీసింగ్ కావాలని డిచ్‌పల్లి బెటాలియన్ వద్ద ధర్నా చేస్తున్నారు. ధర్నా చేస్తున్న మమ్మల్ని రక్తం కారేలా గుంజుకు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .

# 'ఫార్ములా-ఈ'పై బిగుస్తున్న ఉచ్చు!

**అనిశాతో విచారణకు ప్రభుత్వ ఆదేశం**

**దర్యాప్తు చేయాలని ఈడీకి సమాచారం?**



హైదరాబాద్: ఫార్ములా-ఈ కార్ల రేస్ వ్యవహారంలో ఉల్లంఘనలు జరిగాయని భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం... బాధ్యులపై చర్యలకు ఉపక్రమిస్తోంది. పోటీ నిర్వహణ సంస్థకు ఏకపక్షంగా చెల్లింపులు జరగడం, ఆర్బీఐ అనుమతి తీసుకోకుండా విదేశీసంస్థకు నిధుల బదిలీ జరగడంపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై అవినీతి నిరోధక శాఖ(అనిశా) ద్వారా విచారణ చేయించడంతోపాటు దర్యాప్తు చేయాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)ను కోరినట్లు సమాచారం. హుస్సేన్‌సాగర్ చుట్టూ ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన 2.8 కి.మీ. ట్రాక్‌లో 2023 ఫిబ్రవరి 11న నిర్వహించిన మొదటి ఫార్ములా-ఈ కార్ల పోటీకి దేశవ్యాప్తంగా అభిమానులు హాజరయ్యారు. ఇది విజయవంతం కావడంతో 2024 ఫిబ్రవరి 10న మరోసారి(సెషన్-10) నిర్వహించేందుకు ఫార్ములా-ఈ ఆపరేషన్(ఎఫ్ఈవో)తో పురపాలక పట్టణాభివృద్ధి సంస్థ (ఎంఏయూడీ) 2023 అక్టోబరులో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందుకు హెచ్ఎండీఏ రూ.55 కోట్లు ఎఫ్ఈవోకు చెల్లించింది.అనంతరం డిసెంబరులో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అయితే ఒప్పందంలో పేర్కొన్న అంశాలను పాటించకపోవడంతో తాము హైదరాబాద్ రేస్ నుంచి తప్పుకొంటున్నట్లు అదే నెలలో ఎఫ్ఈవో ప్రకటించింది. అనంతరం 'సెషన్-10' రద్దయింది. ఈ పోటీల నిర్వహణలో ఉల్లంఘనలు జరిగాయని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించింది. బోర్డు, ఆర్థికశాఖల నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండానే రూ.55 కోట్లను విదేశీ సంస్థకు హెచ్ఎండీఏ చెల్లించిందన్నది ప్రధాన అభియోగం. దీనిపై వివరణ ఇవ్వాలంటూ ఎంఏయూడీ అప్పటి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్‌కు సీఎస్ శాంతికుమారి మెమో ఇచ్చారు. దీనికి అర్వింద్‌కుమార్ జవాబిస్తూ... మొత్తం ప్రక్రియ త్వరగా జరగాలన్న ఉద్దేశంతోనే చెల్లింపులు జరిపామని,

ఇదంతా పురపాలక పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోనే జరిగిందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై విచారణ జరపాల్సిందిగా అనిశాను ఇటీవల ప్రభుత్వం ఆదేశించినట్లు తెలుస్తోంది. దర్యాప్తు చేయాలని ఈడీని సైతం కోరినట్లు సమాచారం. దీంతో కొంతకాలంగా స్తబ్దుగా

ఉన్న ఫార్ములా-ఈ వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది.




# తెలంగాణలో డ్రగ్స్ నియంత్రణకు కీలకమైన నిర్ణయం

**హైదరాబాద్:** తెలంగాణలో డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. డ్రగ్స్ నియంత్రణకు సోల్జర్స్‌ను, నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేయబోతోంది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయనుంది. ఇప్పటి వరకు డ్రగ్స్ వాడకం నగరాలకు, పట్టణాలకు మాత్రమే పరిమితం అయ్యేది. ఇప్పుడు గ్రామస్థాయికి చేరుకుంది. కొన్ని ప్రాంతాల్లో స్కూల్‌కు సమీపంలో ఉన్న దుకాణాల్లో కూడా డ్రగ్స్ పెడ్లర్లు అమ్మకాలు మొదలు పెట్టారు. ఇలా రోజుకో రూపంలో గంజాయి లాంటి మత్తు పదార్థాలను విక్రయించే ముఠాలను అరికట్టడం పోలీసులకు ప్రభుత్వానికి సవాల్‌గా మారింది. ఒకట్రెండు డిపార్టమెంట్లతో దీన్ని నిర్మూలించడంలో సమస్యలు ఎదురవుతున్నాయి. సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా చైతన్యం అవుతున్న వాళ్లు తక్కువమందే ఉంటున్నారు. ప్రజల సహకారంతో ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఓవైపు పెడ్లర్లపై ఉక్కుపాదం మోపుతూనే వినియోగదారులను అరికట్టే ప్రయత్నాల్లో ప్రభుత్వం సరికొత్త విధానం తీసుకొస్తోంది. ప్రభుత్వ టీచర్లు, ప్రిన్సిపల్, రెవెన్యూ అధికారులను ఇందులో భాగస్వాములను చేయనుంది. వీరితోపాటు వైద్యులు, పారామెడికల్ స్టాఫ్, ఆశా వర్కర్లు, అంగన్వాడీలతో కమిటీలు ఏర్పాటు చేయనున్నారు. వీళ్లకు డ్రగ్స్ కంట్రోల్‌లో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. గ్రామస్థాయిలో పోలీస్ సర్వేలెన్స్‌కు దూరంగా మాదక ద్రవ్యాలు విక్రయిస్తున్న, వినియోగిస్తున్న వారి వివరాలు సేకరించనున్నారు. వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం, వాటికి దూరంగా ఉండేలా చేయనున్నారు. ఇలా దశల వారీగా వివిధ ప్రణాళికలు అమలు చేసి డ్రగ్స్‌రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దాలని చూస్తున్నారు. ఇప్పటికే తెలంగాణలో డ్రగ్స్‌పై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. పబ్బులు, ఇతర ప్రైవేటు పార్టీలపై దాడులు చేస్తోంది. అమ్మేవారిపై నిఘా పెట్టారు. కొంటున్న వారికి కౌన్సిలింగ్ ఇస్తున్నారు.

# ఉద్యోగుల సమస్యలపై ఉపసంఘం

హైదరాబాద్:రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై చర్చించి, పరిష్కారం చూపేందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఛైర్మన్‌గా మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. సభ్యులుగా మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రత్యేక ఆహ్వానితుడిగా ప్రభుత్వ సలహాదారు కేశవరావు ఉంటారని వెల్లడించారు. పెండింగ్ డీఏలపై శుక్రవారం సాయంత్రంలోగా స్పష్టత ఇస్తామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి... హైదరాబాద్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో గురువారం 206 సంఘాలతో కూడిన టీజీజాక్ ఛైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో



జరిగిన సమావేశంలో మూడు గంటలపాటు, వి.లచ్చిరెడ్డి ఛైర్మన్‌గా ఉన్న టీజీజాక్ భేటీలో గంటపాటు పాల్గొన్నారు. అన్ని సంఘాల నేతలు సమస్యలను ప్రస్తావించాలని కోరిన సీఎం... దాదాపు రెండు గంటలపాటు వాటిని సావధానంగా విని, పలు అంశాలను రాసుకున్నారు. అనంతరం గంటపాటు మాట్లాడారు. ఆయా సమావేశాలకు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జీఏడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మహేష్‌దత్ ఎక్కా తదితరులు హాజరయ్యారు. సీఎం మాట్లాడుతూ... "ప్రస్తుతం జరుగుతున్నది రౌండ్ టేబుల్ సమావేశం. ఇందులో అందరం సమానమే. ఐకాస బలపడాలని కోరుకుంటున్నాం. ప్రశ్నిస్తే సంఘం నాయకులను జైల్లో పెట్టే సంస్కృతి మాది కాదు. 317 జీఓపై కమిటీ నివేదిక సమర్పించింది. దానిపై మంత్రివర్గ సమావేశంలో చర్చించి, నిర్ణయం తీసుకుంటాం. నివేదికను నేనింకా చదవలేదు. సీఎస్ శుక్రవారం ఐకాస ప్రతినిధుల సమక్షంలో నివేదికను తెరిచి, ప్రతులను అందజేస్తారు. నివేదిక రహస్యమేమీ కాదు. అందులో ఏకీభవించిన వాటిని వెంటనే పరిష్కరిస్తాం. అభ్యంతరాలుంటే మరోసారి చర్చించవచ్చు" అని హామీ

# విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదన సరికాదు

**నిజామాబాద్:** రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన విద్యుత్ డిస్కంలు వివిధ కారణాలు చెప్పి18,500 కోట్ల రూపాయల విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపేందుకు సిద్ధమైందని బిఆర్ఎస్ ఆరోపిస్తోంది. రూ.963 కోట్ల ట్రూ అప్ ఛార్జీలు, రూ.16,364 కోట్ల విద్యుత్ ఛార్జీలు ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రూ.1,200 కోట్ల విద్యుత్ ఛార్జీల పెంపు కోసం విద్యుత్ సంస్థలు పిటిషన్లు దాఖలు చేశాయి. వాటిని వెంటనే తిరస్కరించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలపై విద్యుత్తు నియంత్రణ మండలి గురువారం నిజామాబాద్ కలెక్టరేట్ చేపట్టిన బహిరంగ విచారణలో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్, విజి గౌడ్ తదితరులు పాల్గొని కమిషన్ సభ్యుల ముందు తమ వాదనలు వినిపించారు. ఈ వసందర్భంగా ఎమ్మెల్యే వేముల మాట్లాడుతూ..ఇళ్లకు వాడుకునే కరెంటు నెలకు 300 యూనిట్లు దాటితే కిలోవాట్‌కు ఫిక్సడు ఛార్జీని ప్రస్తుతం రూ.10 వసూలు చేస్తుండగా దాన్ని రూ.50 కి పెంచాలని డిస్కంలు కోరటం సరికాదన్నారు. ఇటీవల కాలంలో విద్యుత్ వినియోగం అనేది చాలా పెరిగిపోయింది. ఎండాకాలం వచ్చిదంటే చాలు 300యూనిట్ల విద్యు త్ వినియోగం సాధారణమైందని పేర్కొన్నారు. ఇది ప్రజలపై పెను భారం మోపుతుంది. వారిని ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. 300 యూనిట్లు పై వాడే మధ్య తరగతి ప్రజలకు దీనివల్ల ప్రతి నెల వేల రూపాయల భారం పడుతుంది. ఇంత పెద్ద ఎత్తున విద్యుత్ ఛార్జీలు పెంచాలని ప్రతిపాదించటం సమంజసం కాదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సవాళ్లు ఎదుర్కొని ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించిందని గుర్తు చేశారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ కేవలం ఒక వ్యాపార వస్తువుగా చూడటం దురదృష్టకరమన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకోవాలన్నారు.

చిన్న పరిశ్రమలకు, భారీ పరిశ్రమలకు ఇచ్చే కరెంట్ కు ఒకే విధమైన రేటు కట్టటమంటే ఒక విధంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి పరిశ్రమలకు ఉరి వేస్తున్నట్లేనని అన్నారు. నిర్ణయం కారణంగా రాష్ట్రంలో ఉన్న ఎస్ఎంఎస్ఈ మొత్తం రోడ్డున పడే పరిస్థితి వస్తుంది. దాంతో లక్షల మంది ఉపాధి కోల్పోతారు.

పరిశ్రమలన్నింటినీ ఒకే గాటున కట్టాలని భావించటం దుర్మా ర్గం. దీని కారణంగా సిరిసిల్ల, కాటేదాన్ సహా చాలా ప్రాంతాల్లో ప్రభుత్వం ఇచ్చే విద్యుత్ సబ్సిడీలు బంద్ అయ్యే పరిస్థితి ఉంటుంది దీంతో వేలాది మంది ఉపాధి పై ప్రభావం చూపుతుందని అన్నారు.


ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయాలతో పారిశ్రామిక రంగంలో మందగమనం మొదలైంది. చాలా కంపెనీలు రాష్ట్రాన్ని వీడి వెళ్తున్నాయి. ఫాక్స్ కాన్ లాంటి సంస్థ తన కంపెనీ విస్తరణను విరమించుకుంది. లాంటి పరిస్థితుల్లో పరిశ్రమలను కాపాడుకోవటానికి వీలైనంత వరకు వారికి ప్రోత్సహాకాలు ఇవ్వాలి. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న పరిశ్రమలు కూడా ఆగమయ్యే విధంగా విద్యుత్ ఛార్జీలను పెంచాలని ప్రయత్నిస్తోంది. ఉచిత విద్యుత్ భారాన్ని మధ్యతరగతి, చిన్న పరిశ్రమలు, భారీ పరిశ్రమలపై వేయాలని ఆలోచిస్తోంది. వారి ఆనాలోచిత నిర్ణయాల కారణంగా మొత్తం రాష్ట్ర అభివృద్ధి కుంటు పడే ప్రమాదం ఉంది. డిస్కంలు ప్రతిపాదించిన 9 ప్రతిపాదనలను తిరస్కరించాలి. డిస్కంలు చేస్తున్న ప్రతిపాదనల వెనుక ఖచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వమే డిస్కంల పేరుతో ప్రజల నడ్డి విరిచేందుకు దొడ్డి దారిలో ప్రయత్నాలు చేస్తోందన్నారు. నిజానికి ఈ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అంటూ అధికారంలోకి వచ్చింది. ఎప్పుడు దాన్ని ఎలా అమలు చేయాలో తెలియక అసంబద్ధ నిర్ణయాలు తీసుకొంటోంది. ట్రూ అప్ ఛార్జీలు, తక్షణం విద్యుత్ ఛార్జీల పెంపు అంటూ కాంగ్రెస్ పార్టీ ప్రజలపై భారాన్ని మోపేందుకు తొందరపడుతోంది. కనుక ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎట్టి పరిస్థితుల్లో విద్యుత్ ఛార్జీల పెంపు అనేది రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తుంది. ఇప్పటికే ఈ ప్రభుత్వం విద్యుత్ సరఫరా లో వైఫల్యం చెందటంతో ప్రజలు, రైతాంగం విసిగిపోయి ఉన్నారు. ఇ÷ుద్యుత్ ఛార్జీల పెంపు ద్వారా జరిగే అనర్థాలను పరిగణలోకి తీసుకోకుండా ఈ ప్రభుత్వం మూర్ఖంగా వ్యవహరిస్తోంది.విద్యుత్ ను ప్రజల జీవనాడిగా ఉన్న ఒక ప్రాథమిక హక్కు గా భావించినప్పుడే ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయి. రాష్ట్రం ఏర్పడితే తెలంగాణ అంధకారం అవుతుందన్న విమర్శలకు దేశంలో ఎక్కడ లేని విధంగా 24 గంటల కరెంట్ ఇచ్చి అవన్నీ తప్పుడు ఆరోపణలని నిరూపించారు. ÷ూష్ట్ర రైతాంగానికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తు నుంచి మొదలుకొని పారిశ్రామిక రంగానికి 24 గంటల నిరంతర విద్యుత్



సరఫరా చేశాం. క్రమంలో కేసీఆర్ గారు విద్యుత్ రంగంలో ఎన్నో అవరోధాలను ఎదుర్కొని విజయాలు సాధించారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు 7 వేల మెగావాట్లు మాత్రమే ఉన్న విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 24 వేల మెగావాట్లకు తీసుకెళ్లారు. ÷ూణ్యమైన విద్యుత్ అందించేందుకు ట్రాన్ ఫార్మర్లు, విద్యుత్ లైన్లను ఆధునీకరించారు. మొత్తం విద్యుత్ రంగంలోనే సమూలమైన మార్పులు తెచ్చారు. క్రమంలో ఎంత ఖర్చైనా వెనుకడలేదు. పైగా ప్రజలపై భారం అసలే మోపలేదు. కేసీఆర్ ప్రభుత్వంలో కూడా డిస్కంలు విద్యుత్ ఛార్జీల పెంపును ప్రతిపాదిం చాయి కానీ ఆయన అందుకు ససేమిరా అన్నారు.ట్రూ అప్ ఛార్జీల పెంపునకు కూడా అనుమతి ఇవ్వకుండా దాదాపు 1200 కోట్ల భారాన్ని ప్రభుత్వమే భరించింది.విద్యుత్ అనేది రాష్ట్ర ప్రగతికి ఇంజన్ లాంటిదని ఆయన భావించారు కనుకే విద్యుత్ ఛార్జీల భారాన్ని ప్రజలపై మోపలేదు. దాని ఫలితాలు ఇవ్వాళ తెలంగాణలో కనిపిస్తున్నాయి రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా కారణంగా రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తి నాలుగు రెట్లు పెరిగింది. ÷ూరీ పరిశ్రమలు, (ఎస్ఎంఎస్ఈ) లకు 24 గంటలు కరెంట్ సరఫరా చేయటంతో పరిశ్రమ వర్గాలు సంతోషంగా ఉన్నాయి. ఎస్ఎంఎస్ఈ రంగం లో తెలంగాణ సాధించిన అభివృద్ధి ని ఇటీవలే కాంగ్రెస్ ప్రభుత్వమే నివేదిక విడుదల చేసింది. తెలంగాణ అభివృద్ధికి విద్యుత్ రంగంలో తీసుకొచ్చిన సమూల మార్పులు, ప్రజలపై ఎలాంటి భారం పడకుండా చేపట్టిన చర్యలే కారణం. ప్రభుత్వం విద్యుత్ ను కేవలం ఒక వ్యాపార వస్తువు గా చూడటం దురదృష్టకరం. లాంటి విద్యుత్ విషయంలో ఈ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. పరిశ్రమలు (ఎస్ఎంఎస్ఈ), గృహాలకు విద్యుత్ ఛార్జీలు అడ్డగోలుగా పెంచితే మొత్తం ఆర్థిక వ్యవస్థ కుదేలవుతుంది.గతంలో ఎన్ని కష్టాలు వచ్చినా ఐఅఖీ గారు, అప్పటి డిస్కం లు ప్రజల పైన విద్యుత్ చార్జీల భారాన్ని వేయలేదు. ప్రభుత్వం బాధ్యత మరిచి అడ్డగోలుగా డిస్కంల ద్వారా చేయిస్తున్న ఈ ప్రతిపాదనలను ఈఆర్సీ తిరస్కరించాలని బాధ్యత కలిగిన ఈఆర్సీ ఈ విషయంలో ప్రజలు, రాష్ట్రం క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకోవాలనీ బీఆర్ఎస్ తరఫున విజ్ఞప్తి చేస్తున్నామని వేముల తదితరులు విన్నవించారు.

# కాంగ్రెస్‌కు ఎటిఎంలా మూసీ సుందరీకరణ

**హైదరాబాద్:** మూసీ ప్రాజెక్టు ఓ పెద్ద స్కామ్ అని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. మూసీని కాంగ్రెస్ నేతలు ఏటీఎంలా మార్చుకున్నారని విమర్శించారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడిన బండి సంజయ్.. కాంగ్రెస్ సర్కార్‌పై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో దోపిడీ జరిగితే.. ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో మూసీ పేరుతో దోచుకోవాలని చూస్తున్నారంట్కూ ÷ర్ అయ్యారు. ఉద్యోగులకు సరిగ్గా జీతాలు ఇవ్వలేకపోతున్నారు కానీ.. మూసీ కోసం రూ. 1.50 లక్షల కోట్లు ఎక్కడి నుంచి తీసుకువస్తారని



నిలదీశారు. మూసీ కోసం అంత అప్పు చేయడం ఎందుకని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. మూసీ నది సుందరీకరణ కోసం లక్షన్నర కోట్లు అప్పు చేస్తే ఆ భారం ఎవరిపై పడుతుందని కాంగ్రెస్ సర్కార్‌ను బండి సంజయ్ నిలదీశారు. ఇప్పటికే రాష్ట్ర పరిస్థితి దారుణంగా ఉందన్నారు. వడ్డీల రూపంలో రూ. 10 నెలల్లోనే రూ. 60 వేల కోట్లు కట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ చేతులెత్తేసిందని విమర్శించారు. మూసీ ప్రక్షాళనకు బీజేపీ వ్యతిరేకం కాదని చెబుతూనే.. కాంగ్రెస్ దోపిడీకి, పేదల ఇళ్ల కూల్చివేతలకు తాము వ్యతిరేకం అని బండి సంజయ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ తీరుకు నిరసనగా శుక్రవారం నాడు ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తామని ప్రకటించారు కేంద్ర మంత్రి. మూసీ పరివాహక ప్రాంతాల్లో ఇళ్లను కూల్చివేయడాన్ని నిరసిస్తూ బీజేపీ నాయకత్వంలో శుక్రవారం నాడు మహాధర్నా చేపట్టనున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడి నాయకత్వంలో ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నారు. ఈ ధర్నాలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పాల్గొననున్నట్లు సమాచారం. మూసీ సుందరీకరణ పేరుతో ప్రజల ఇళ్లను కూల్చొద్దని డిమాండ్ చేస్తోంది బీజేపీ. అదే సమయంలో మూసీ ప్రాజెక్టు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం భారీ దోపిడీకి పాల్పడుతోందని ఆరోపిస్తున్నారు ఆ పార్టీ నేతలు.

# ఫిరాయింపులను ప్రోత్సహించడం ఆశ్చర్యం

ఇంట్లో సమావేశం నిర్వహించడాన్ని ఎమ్మెల్సీ తీవ్రంగా తప్పుబట్టారు. ముఖ్య అనుచరుడి హత్యతో తీవ్ర మనోవేదనకు గురైనఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై కూడా అసహనాన్ని వ్యక్తం చేస్తూ పలు వ్యాఖ్యలు చేశారు. తాజాగా పార్టీలో కొనసాగుతున్న పరిణామాలను జీర్ణించుకోలేక తీవ్ర మానసిక వ్యధతో ఏఐసీసీ చీఫ్‌కు జీవన్ రెడ్డి లేఖ రాశారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ గురించి లేఖలో సంచలన వ్యాఖ్యలు చేశారు. నేను నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ నన్ను అగౌరవంగా, అవమానంగా చూస్తోంది. నా భవిష్యత్తు కార్యాచరణ పార్టీనే మార్గదర్శకం చేయాలి. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి , పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లకు ఎమ్మెల్సీ లేఖ రాశారు. కాంగ్రెస్‌లో తనకు జరుగుతున్న అన్యాయం, పరిణామాలను వివరిస్తూ ఎమ్మెల్సీ లేఖ రాశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే సంజయ్ అనుచరుడిగా భావించే సంతోష్ కాంగ్రెస్ పార్టీ నాయకుడిని హత్య చేశాడని వెల్లడించారు. పదేండ్లు అనేక దౌర్జన్యాలను ఎదుర్కున్నామని.. కాంగ్రెస్ ముసుగు కప్పుకొని మళ్ళీ దౌర్జన్యాలు చేస్తామంటే ఎలా భరించాలని అడిగారు. పార్టీని కన్నతల్లి అనుకున్నానని.. పార్టీ తనకు అనేక అవకాశాలు ఇచ్చిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్‌పై పోటీ చేయమంటే చేశానన్నారు. నన్ను ప్రతిపక్షాలు ఏకాకిని చేసి హేళన చేసినా తట్టుకొని నిలబడ్డాను. పార్టీ అధిష్ఠానం నా గౌరవాన్ని కాపాడతానని నోటిమాటగా చెప్పింది. పార్టీ ఫిరాయింపులకు ముఠా నాయకుడు ఉన్నాడు. పార్టీ ఫిరాయింపులకు ముఠా నాయకుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి. పది మంది ఎమ్మెల్యేలు లేకపోతే ప్రభుత్వం కొనసాగాదా.. రాహుల్ ఏం చెప్తున్నాడు. మనం ఏం చేస్తున్నాం. మా పార్టీ నాయకుడు గంగారెడ్డిని చంపిన వ్యక్తి బీఆర్ఎస్ తరపున ఎన్నికల్లో డబ్బులు పంచారు. గంగారెడ్డిని చంపిన సంతోష్‌పై అనేక క్రిమినల్ కేసులు ఉన్నాయి. గంగారెడ్డిని మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా నేను ప్రపోజ్ చేశారు. ఎవరి అండదండలు చూసుకొని సంతోష్ మా నాయకుడిని చంపాడు అంటూ ఆయన ప్రశ్నలు కురిపించారు. అలాగే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌పై కూడా జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'కాంగ్రెస్ పార్టీ పుట్టిందే మా ఇంట్లో అంటున్నాడు. మీ ఇంట్లో కాంగ్రెస్ పార్టీ పుడితే పరాయి ఇంటికి ఎందుకు వెళ్ళాడు. సంజయ్ ఎప్పుడైనా కాంగ్రెస్ పార్టీకి ఓటేశాడా.. నేను రాజీవ్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరాను. సంజయ్ చొక్కారావు మనవడిని అని చెప్పుకుంటున్నారు. ఇందిరా గాంధీ కష్టకాలంలో ఉన్నప్పుడు చొక్కారావు జనతా పార్టీలో చేరాడు. సంజయ్ టీఆర్ఎస్‌లో ఎన్నడూ లేడు. అక్కడి ఉద్యమ నాయకుల మధ్య సమన్వయ లోపం వల్ల సంజయ్ తెరపైకి వచ్చాడు. అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీలో చేరతామంటే ప్రజాస్వామ్యం ఉంటుందా. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిన కేసీఆర్ పరిస్థితి ఏమయిందని అంటూ వ్యాఖ్యలు చేశారు. అలాగే పోచారం శ్రీనివాస్‌రెడ్డి పైనా ఎమ్మెల్సీ విరుచుకుపడ్డారు. భట్టికి ప్రతిపక్ష నేత హోదా పోవడానికి కారణం పోచారమన్నారు. పోచారం లాంటి వాడిని పార్టీలో చేర్చుకోవడం ఏంటి? పోచారం సలహాదారుడు ఏంటి. పార్టీ ఫిరాయింపుల క్రమబద్ధీకరణ విషయంలో పోచారం సలహాలు ఇవ్వగలడు అంటూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

నేను నిద్రలేని రాత్రులు గడుపుతున్నాను. పార్టీని వదిలి వెళ్ళాలనే ఆలోచన చేయలేకపోతున్న. అవమానాలు భరించుకుంటూ ఉండాలా? రేవంత్ మా నాయకుడు. ఆయన్ని తప్పకుండా కలుస్తాను. కాంగ్రెస్ కార్యకర్తల ఆవేదన మా వ్యక్తిగతం అని పీసీసీ చీఫ్ భావిస్తే నేనేం చేయగలను. పార్టీ పట్ల గౌరవం లేకనే నేను ఇక్కడి దాకా వచ్చానా.. ఇప్పటికీ నాకు పార్టీపై గౌరవం ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. రేవంత్ నాయకత్వంలో ప్రభుత్వం సమర్థవంతంగా పని చేస్తోంది. నేను రాజకీయం చేయడం లేదు.

సంజయ్ భుజాలు తడుముకుంటున్నాడు. మా పార్టీ నాయకుడిని చంపిన నిందితుడు సంజయ్ అనుచరుడు కాదని చెప్పగలరా.. సంజయ్ ఏ పార్టీలో ఉన్నాడో ఆయనకి క్లారిటీ లేదా.. దానం నాగేందర్‌కు ఎంపీ టికెట్ ఇవ్వడాన్ని సమర్థించడం లేదు. నేను ఎప్పుడూ పార్టీ ఫిరాయించలేదు. నాకు నేనుగా మంత్రి పదవికి రాజీనామా చేశారు. పదేండ్లలో నేను పార్టీని నిలబెట్టాను. రాహుల్ ప్రధాని కావాల్సిందే. నామినేటెడ్ పదవులు మాకు ఇవ్వాలి. పార్టీలో మాదే ఆధిపత్యం ఉండాలి అంటే ఎలా. పార్టీ ఫిరాయించి ముసుగేసుకొని దౌర్జన్యం చేయడం బ్లాక్ మెయిల్ కాదా. నా మానసిక పరిస్థితి అర్థం చేసుకోండి. పార్టీ ఫిరాయింపులు జరిగాయో లేదో క్లారిటీ లేకుండా పోతుంది. నేను పార్టీకి అంతర్గతంగా లేఖ రాశాను. ఆవేదన భరించలేక బయటకి చెప్పుకుంటున్నానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

# తెలంగాణలోనే సొంతంగా సీడ్ గార్డెన్

**హైదరాబాద్:** భవిష్యత్తులో తెలంగాణలోనే సొంతంగా సీడ్ గార్డెన్ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలిస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మలేసియా పర్యటనలో ఉన్న మంత్రి.. రెండో రోజు పలు సంస్థలను సందర్శించారు. ప్రపంచంలో అతి పెద్ద వ్యాపార ఆధారిత క్రూడ్ ఫామాయిల్ ఉత్పత్తిదారుల్లో ఒకటైన ఎఫ్‌జీవీ కంపెనీ సీడ్ గా÷-డ్గ÷న్‌ను సందర్శించారు. నర్సరీలను, అధునాతన సాంకేతిక పద్ధతులతో ఉన్న విత్తన కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఆ కంపెనీ ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సొంతంగా సీడ్ గా÷-డ్గ÷న్ ఏర్పాటుకు ఎఫ్‌జీవీ కంపెనీ సహకరించాలని కోరారు. అందుకు రాష్ట్ర భాగస్వామ్యంతో పని చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు.

అనంతరం ఎఫ్‌జీవీ కంపెనీ ర్గి÷నైరీ కర్మాగారాన్ని సందర్శించి అక్కడ తయారు చేసే వివిధ ఉత్పత్తులను మంత్రి పరిశీలించారు. కంపెనీ తీసుకునే జాగ్రత్తలు, వివిధ ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న డిమాండ్ గురించి మంత్రి తుమ్మలతోపాటు అధ్యయన బృందానికి ఆ సంస్థ ప్రతినిధులు వివరించారు.

# నల్ల వెంకటేశ్వర్లకు ఘోష్ కమిషన్ ప్రశ్నలు

**హైదరాబాద్:** కాళేశ్వరం కమిషన్ విచారణకు విశ్రాంత ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఆయన్ను విచారణ కమిటీ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ విచారించారు. ఆనకట్టల నిర్మాణం, నాణ్యత, నిబంధనలు, నిర్వహణపై పలు ప్రశ్నలు వేశారు. గతంలోనూ నల్లా వెంకటేశ్వర్లును జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారించింది. ఆయన్ను గురువారం మరోసారి క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. నల్లా వెంకటేశ్వర్లుపై కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. నిజాలు, దస్త్రాల ఆధారంగానే సమాధానాలు చెప్పాలంది. కమిషన్ ముందు నిరాధారమైన వ్యాఖ్యలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించింది. కాళేశ్వరం డీపీఆర్‌పై నిర్ణయం ఎప్పుడు, ఎవరు తీసుకున్నారని ఆయన్ను ప్రశ్నించారు. 2016లో అప్పటి సీఎం ఆదేశాలతో నిర్ణయం జరిగిందని వెంకటేశ్వర్లు బదులిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఆలోచన అప్పటి సీఎందేనని తెలిపారు. సమీక్షకు పిలిచేవరకు తమకు ఎలాంటి సమాచారం లేదన్నారు. సీడబ్ల్యూసీ ఆమోదం తర్వాతే డీపీఆర్ మార్పులు జరిగాయా అని కమిషన్ ప్రశ్నించింది. దానికి వెంకటేశ్వర్లు అవునని సమాధానమివ్వగా.. మార్పులు ఎవరు చేశారని జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. ఉన్నత స్థాయి కమిటీ ఆదేశాలతో మార్పులు జరిగినట్లు వెంకటేశ్వర్లు చెప్పారు. 3 ఆనకట్టల నిర్మాణ స్థలాన్ని వ్యాప్కోస్ సూచించిందన్నారు. ప్రభుత్వం, అధికారుల ప్రమేయం లేకుండానే వ్యాప్కోస్ ఎలా సూచిస్తుందని కమిషన్ ప్రశ్నించింది.

# ఎట్టకేలకు జానీ మాస్టర్‌కు బెయిల్

**హైదరాబాద్:** లైంగిక వేధింపుల కేసులో నిందితుడిగా ఉన్న కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు బెయిల్ మంజూరైంది. తనని లైంగికంగా వేధించారన్న మహిళా కొరియోగ్రాఫర్ ఫిర్యాదు మేరకు ఆయనపై పోలీసులు పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో రెండు వారాలుగా ఆయన చంచల్‌గూడ జైలులో ఉన్నారు. పోక్సో చట్టం కింద కేసు నమోదవడంతో ఆయనకు ప్రకటించిన నేషనల్ అవార్డును నిలిపివేస్తున్నట్లు అవార్డుల కమిటీ ప్రకటించింది. ఈ అవార్డు ఫంక్షన్ కోసం జానీ మాస్టర్ మధ్యంతర బెయిల్ కూడా పొందారు. తాజాగా మరోసారి తనకు బెయిల్ మంజూరు చేయాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించగా షరతులతో కూడిన బెయిల్ మంజూరైంది. జానీ తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడంటూ ఆయన అసిస్టెంట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2017లో జానీ మాస్టర్ పరిచయ మయ్యాడు. 2019లో అతని బృందంలో సహాయ నృత్య దర్శకురాలిగా చేరాను. ముంబయిలో ఓ సినిమా చిత్రీకరణ నిమిత్తం జానీ మాస్టర్‌తో పాటు నేను, మరో ఇద్దరు సహాయకులం వెళ్లాం.

అక్కడ హోటల్‌లో నాపై జానీ మాస్టర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే పని నుంచి తొలగిస్తానని, సినిమా పరిశ్రమలో ఎప్పటికీ పని చేయలేవని బెదిరించాడు. దీన్ని అవకాశంగా తీసుకుని.. హైదరాబాద్ నుంచి ఇతర నగరాలకు సినిమా చిత్రీకరణకు తీసుకెళ్లిన సందర్భాల్లో పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. షూటింగ్ సమయంలోనూ వ్యానిటీ వ్యాన్‌లో అసభ్యంగా ప్రవర్తించేవాడు. వేధింపులు భరించలేక జానీ మాస్టర్ బృందం నుంచి బయటకొచ్చేశాను.

# మెడికవర్" ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, అక్టోబర్ 24**




**✍ ల్యాప్రోస్కోపి ద్వారా చెడిపోయిన కిడ్నీ తొలగింపు.**

**✍ జిల్లాలోనే మొదటి సారిగా ల్యాప్రోస్కోపితో కి హెూల్ సర్జరీ.**

**✍ ప్రముఖ యూరాజిలిస్టు, ఎండ్రాలజిస్టు, లేజర్ సర్జన్ వైద్యులు ఎ.సతీష్ వెల్లడి.**

జిల్లా కేంద్రంలోని మెడికవర్ ఆసుపత్రిలో వైద్యులు అరుదైన శస్త్రచికిత్స చేశారు. ఓ యువతికి ల్యాప్రోస్కోపి ద్వారా ఎలాంటి కోతలు లేకుండా కుడి వైపు కిడ్నిని తొలగించారు. గురువారం ఎల్లమ్మగుట్టలోని మెడికవర్ ఆసుపత్రిలో ప్రముఖ యూరాజిలిస్టు, ఎండ్రాలజిస్టు, లేజర్ సర్జన్ వైద్యులు ఎ.సతీష్ విలేకరుల సమావేశంలో చికిత్స వివరాలు వెల్లడించారు. ఏర్పాటు చేశారు. నగరంలోని ఆటోనగర్ కు చెందిన 28 ఏళ్ళ మహిళ యాస్మిన్ బేగం తీవ్ర నడుమునొప్పి, ఇన్ ఫెక్షన్, జ్వరంతో బాధపడుతూ తనను సంప్రదించారన్నారు. దీంతో ఆమెకు వైద్య పరీక్షలు, సిటిస్కాన్ నిర్వహించామని అన్నారు. అలాగే కిడ్నిల పనితీరు కోసం హైదరాబాద్ లో టెస్టులు చేయించగా ఆమెకు కుడి వైపు కిడ్ని పనితీరు బాగాలేదని రిపోర్టులో తేలిందన్నారు. ఈ సమస్యతోనే యువతికి తీవ్రజ్వరం, ఇన్ ఫెక్షన్, నడుము నొప్పి వస్తున్నట్లు గుర్తించామన్నారు. సదరు మహిళకు ల్యాప్రోస్కోపి ద్వారా పనితీరు బాగాలేని కుడి వైపు కిడ్నిని తొలగించడం జరిగిందన్నారు. ఎటువంటి కుట్లు లేకుండా ల్యాప్రోస్కోపితో కి హెూల్ సర్జరీ ద్వారా తొలగించినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం వివాహిత ఆరోగ్యంగా ఉందన్నారు.

**ఒక కిడ్నితో కూడా మనిషి ఆరోగ్యంగా జీవించవచ్చు.**

ఒక కిడ్నితో కూడా అయిన మనిషి ఆరోగ్యంగా జీవించవచ్చని, కానీ ఆహార సూత్రలతో పాటు జీవనశైలిలో చిన్నపాటి మార్పులు అవసరం అన్నారు. అయితే సాధారణంగా పనితీరు బాగాలేని కిడ్నిని ఓపెన్ సర్జరీ ద్వారా తొలగిస్తారన్నారు. కానీ ల్యాప్రోస్కోపి ద్వారా పేషెంట్ కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కి హెూల్ సర్జరీ ద్వారా కిడ్నిని తొలగించడం తమ వద్ద జరుగుతుందన్నారు. ల్యాప్రోస్కోపి ద్వారా కిడ్నిని తొలగించడం నిజామాబాద్ జిల్లాలోనే మొదటిసారి అని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మెడికవర్ ఆసుపత్రిలో ల్యాప్రోస్కోపి ద్వారా కీ హెూల్ సర్జరీ నిర్వహిస్తున్నామని, సమస్య ఉన్న వారు ధైర్యంగా ముందుకు వచ్చి చికిత్స తీసుకోవాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో మత్తు వైద్యులు వసు, ఆసుపత్రి ఇంచార్జి స్వామి, డీఏఎస్ యాజ్ఞ,మార్కెటింగ్ హెడ్ వినయ్ లు పాల్గొన్నారు.

# బీడి "జీవనభృతి"కి ఆంక్షలు ఎత్తివేయాలి.





**బిఎల్ టియు, ఏఐఎఫ్ టియు నాయకుల డిమాండ్.**

**బీబీపేటలో కార్మికుల ర్యాలీ, ఎంపిడిఓ కార్యాలయం ముట్టడి.**

**వేగుచుక్క న్యూస్. బీబీపేట, అక్టోబర్ 24:**



బీడి జీవనభృతి పై ఉన్న ఆంక్షలు ఎత్తివేసి, ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు జీవన భృతి రూ" 4016 ఇవ్వాలని తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం (బిఎల్ టీయూ) రాష్ట్ర అధ్యక్షులు యస్. సిద్దిరాములు, కార్యదర్శి ఆంజనేయులు, తెలంగాణ శ్రామిక శక్తి బీడీ వర్కర్స్ యూనియన్ (ఎఐఎఫ్ టీయూ) అధ్యక్షురాలు అనసూయ, రాష్ట్ర నాయకురాలు వెంకటలక్ష్మి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం బిబీపేట మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, ఎంపిడిఓ కార్యాలయంను ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ, 2014 సంవత్సరం కటాఫ్ ను ఎత్తివేసి, ఎలాంటి షరతులు లేకుండా జీవన భృతి పెంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికలలో బీడీ కార్మికులకు ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయడం లేదన్నారు.లక్షలాది మంది బీడీ కార్మికుల ఓట్లతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా 4016 రూపాయల జీవన భృతి బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న బీడీ కార్మికులు, ప్యాకర్లకు, బట్టి, చటన్ తదితరులకు అమలు చేయాలని అన్నారు. లేదంటే రానున్న స్థానిక ఎన్నికలలో బీడీ కార్మికులు ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పుతారని పేర్కొన్నారు. కేంద్రం ప్రభుత్వం బీడీ పరిశ్రమపై అనేక ఆంక్షలు, కోప్టా చట్టం, జీఎస్టి పెట్టడం వల్ల యాజమాన్యాలు ఉత్పత్తి తగ్గిస్తున్నారని అన్నారు. దీని వల్ల బీడీ కార్మికులకు చేతినిండా పనిలేకుండా పోతుందని, నెలలో 10 రోజులు కూడా కంపనీ నడవడం లేదన్నారు. ప్రత్యామ్నాయ ఉపాధి లేకపోవడంతో కార్మికుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం జీవన భృతి పెంచి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం నాయకులు నాగరపు ఎల్లయ్య, శ్రామిక శక్తి బీడి వర్కర్స్ యూనియన్ నాయకులు కుర్తి లింగం తో పాటు సయ్యద్, గంగాదర్, యస్. రాంచద్రం, లక్ష్మి నారయణ, శివనందం, నర్సింలు, శంకర్, రోజా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీలు పెంచితే పరిశ్రమలు మూతపడుతాయి.

**నిరుద్యోగం పెరగడంతో పాటు ప్రజలు అవస్థలు ఎదుర్కుంటారు.**

**మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, అక్టోబర్ 24**



విద్యుత్ చార్జీలు పెంచితే పరిశ్రమలు మూతపడటం ఖాయమని, తద్వారా నిరుద్యోగం పెరగడంతో పాటు అన్ని వర్గాల ప్రజలు అవస్థలు ఎదుర్కుంటారని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో గురువారం విద్యుత్ చార్జీల పెంపుపై నిర్వహించిన బహిరంగ విచారణలో ప్రశాంత్ రెడ్డితోపాటు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్ పాల్గొన్నారు. బహిరంగ విచారణ అనంతరం ప్రశాంత్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో విద్యుత్ చార్జీలు పెంచకుండా, 24 గంటల కరెంటు కెసిఆర్ అందించారని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే ప్రజల పై విద్యుత్ చార్జీలు పెంచి భారం వేయడానికి సిద్ధం అవుతోందని ఆరోపించారు. విద్యుత్ చార్జీల పెంపును తాము సమర్థిస్తున్నామని కాంగ్రెస్ కిసాన్ ఖేత్ నాయకుడు శశిభూషణ్ విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ ముందు పేర్కొనడం కాంగ్రెస్ స్టాండ్ ను తెలియజేస్తోందన్నారు. రూ.10గా ఉన్న ఫిక్స్ చార్జీని రూ.50కి పెంచాలని నిర్ణయించారని, ఈ నిర్ణయం ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతుం దన్నారు. 300 యూనిట కుపైగా విద్యుత్ ను వినియోగించే వారికే పెంపు వర్తిస్తుందని అంటున్నారని, ఈ రోజుల్లో 300 యూనిట్ల వినియోగం మామూలు విషయమేనని పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని ఒప్పుకోవద్దని తాము కమిషన్ కు విన్నవించినట్లు తెలిపారు. చార్జీలు పెంచితే పరిశ్రమలు సిమెంట్, స్టీల్ తదితర వాటి ధరలు పెరిగి మళ్లీ సామాన్యులపై తీవ్ర భారం పడుతుందన్నారు.

# విద్యార్థులు దేశభక్తి పెంపొందించుకోవాలి.

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, అక్టోబర్ 24**






**ఎన్ సిసి కమాండింగ్ ఆఫీసర్, లెఫ్టినెంట్ కల్నల్ విష్ణు పి. నాయర్.**

**సాందీపని డిగ్రీ కళాశాలలో ఎన్ సిసి యూనిట్ ప్రారంభం.**

విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని ఎన్ సిసి కమాండింగ్ ఆఫీసర్, లెఫ్టినెంట్ కల్నల్ విష్ణు పి. నాయర్ పిలుపునిచ్చారు. పట్టణంలోని సాందీపని డిగ్రీ కళాశాలకు ఎన్ సీసీ యూనిట్ ను కేటాయించగా, గురువారం ఎన్ సిసి కమాండింగ్ ఆఫీసర్, లెఫ్టినెంట్ కల్నల్ విష్ణు పి. నాయర్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా కల్నల్ విష్ణు పి. నాయర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని, దేశ సేవ చేయడానికి ఎన్ సీసీ ఒక మార్గమని తెలిపారు. ఎన్ సీసీ లో చేరడం వల్ల మానసికంగా, శారీరకంగా దృఢంగా తయారు అవుతారని, విద్యా, ఉద్యోగాల్లో ప్రత్యేక అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాందీపని కళాశాల డైరెక్టర్లు ఆర్. హరిస్మరణ్ రెడ్డి, బి. బాలాజీ రావు, రాజేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ సాయిబాబు, అకాడమిక్ ప్రిన్సిపల్ మనోజ్ కుమార్,ఎన్ సీసీ సుబేదార్ రానా, ఉపన్యాసకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# టియు మెయిన్ క్యాంపస్ ను విసి ఆకస్మిక సందర్శన.

**- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరిక.**

**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి, అక్టోబర్ 24:**

తెలంగాణ విశ్వవిద్యాలయం మెయిన్ క్యాంపస్ ను గురువారం వైస్ -ఛాన్సలర్ ఆచార్య టి. యాదగిరిరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.యాదగిరి తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అన్ని విభాగాలలోనీ తరగతి గదులలో బోధనా జరుగుచున్న తీరును పర్యవేక్షించారు. విద్యార్థుల హాజరు శాతం మెరుగుపరుచుకోవాలని విభాగాధిపతులకు సూచించారు. అధ్యాపకులందరూ సమయపాలన పాటించాలని, అనుమతితో మాత్రమే సెలవులను వాడుకోవాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని వైస్ -ఛాన్సలర్ టి యాదగిరిరావు హెచ్చరించారు. ఈ తనిఖీలో వైస్ -ఛాన్సలర్ వెంట కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ ఆరతి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మావురపు సత్యనారాయణ రెడ్డి, వివిధ విభాగాధిపతులు ఉన్నారు.

# పోలియో రహిత సమాజం నిర్మించాలి.

**- అర్ అర్ ఫౌండేషన్ డైరెక్టర్ సుచరిత రెడ్డి.**

**వేగుచుక్క న్యూస్, హైదారాబాద్, అక్టోబర్ 24:**



పోలియో రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అర్ అర్ ఫౌండేషన్ డైరెక్టర్ సుచరిత రెడ్డి పిలుపునిచ్చారు. పోలియో డే సందర్భంగా గురువారం హైదరాబాద్ లో ఆమె మాట్లాడారు. పోలియో రహిత భారత్ గా 2014లో డబ్ల్యూఎచ్ఓ ప్రకటించింది అని ఆమె తెలిపారు. అప్పటి నుండి పోలియో రహిత దేశంగా నిలపాడానికి పెద్ద ఎత్తున కృషి జరిగిందని అన్నారు. భవిష్యత్తులోనూ ప్రతి ఒక్కరూ పోలియో రహిత సమాజం కోసం భాగస్వామి కావాలని, పోలియో వ్యాక్సిన్ గురించి అవగాహన పెంపొందించుకోవాలని అని సుచరిత రెడ్డి అన్నారు.

# సీడీపీ నిధులు విడుదల చేయాలి.

**- మంత్రి జూపల్లికి అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ వినతి.**

**వేగుచుక్క న్యూస్, హైదారాబాద్, అక్టోబర్ 24:**



నగర అభివృద్ధికి ఉపయోగపడే సీడీపీ నిధులు విడుదల చేయాలని నిజమాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా కోరారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి అప్పటినుంచి నిధులు విడుదల చేయలేదన్నారు. ఇకనైనా టీయూ ఎఫ్ఐడీసీ, సీడీపీ నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు.

# విద్యార్థులకు చిన్ననాటి నుంచే సంస్కృతి అలవర్చాలి

**మాజీ ఉపరాష్టపతి వెంకయ్యనాయుడు**



**హైదరాబాద్:**భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను చిన్నారులకు విద్యార్థి దశ నుంచే అలవాటు చేయాలని మాజీ ఉపరాష్టపతి వెంకయ్యనాయుడు తెలిపారు. కాకర్ల సుబ్బారావు శతజయంతి వేడుకల్లో భాగంగా మాదాపూర్ శిల్పకళా వేదికపై ఇంటర్నేషనల్ స్కూల్ షేక్‌పేట్ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కిమ్స్ ఆసుపత్రి వ్యవస్థాపకులు భాస్కర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ చిన్నారులు ఫోన్లలకు అలవాటు పడి మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారని, వారిని వాటికి దురంగా ఉంచాలన్నారు. చిన్నారులకు ఏం నేర్పిస్తామో వాటినే అలవాటు చేసుకుంటారని చెప్పారు. ప్రస్తుతం విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం అధికంగా ఉందన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అకట్టుకున్నాయి. కాకర్ల సుబ్బారావు వైద్య రంగంలో చేసిన కృషిని వివరిస్తూ విద్యార్థులు నాటికను ప్రదర్శించారు.

వేగుచుక్క
అక్టోబర్ 25 శుక్రవారం 2024





# పుష్-2 విడుదల తేదీ ప్రకటన





సుకుమార్ దర్శకత్వం వహిస్తోన్న చిత్రం 'పుష్ప ది రూల్'. 'పుష్ప ది రైజ్'కు సీక్వెల్‌గా తెరకెక్కుతోన్న ఈ సినిమా విడుదల కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సినిమా విడుదలకు సంబంధించిన వివరాలు తెలియజేస్తూ చిత్ర నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్స్ గురువారం మీడియా ముందుకు వచ్చారు. సినిమా చిత్రీకరణకు సంబంధించిన విషయాలతోపాటు, రిలీజ్ డేట్ గురించి మాట్లాడారు. అభిమానుల కోరిక మేరకు అనుకున్న డేట్ డిసెంబర్ 6 కంటే ఒక రోజు ముందే డిసెంబర్ 5 దీనిని విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. దీనిపై బన్నీ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సుకుమార్ – అల్లు అర్జున్ హ్యాట్రిక్ కాంబినేషన్‌లో 'పుష్ప ది రైజ్' తెరకెక్కింది. రష్మిక కథానాయిక. ఫహద్ ఫాజిల్, సునీల్, అనసూయ కీలక పాత్రలు పోషించారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మితమైంది. ఎన్నో అంచనాల మధ్య 2021లో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. ఈ చిత్రానికి గాను అల్లు అర్జున్ ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డును అందుకున్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో 'పుష్ప' తీర్చిదిద్దారు. కూలీగా తన ప్రయాణాన్ని మొదలుపెట్టిన పుష్పరాజ్.. ఎర్రచందనం సిండికేట్‌ను శాసించే స్థాయికి ఎలా వెళ్లాడనే ఆసక్తికర అంశాలతో 'పుష్ప ది రైజ్' చిత్రీకరించారు. ఆ తర్వాత అతడికి ఎదురైన ఇబ్బందులు ఏమిటి? వాటిని ఎలా ఎదుర్కొన్నాడు? అనే అంశాలతో 'పుష్ప ది రూల్' సిద్ధమవుతోంది. ప్రస్తుతం ఇది చిత్రీకరణ దశలో ఉంది. రిలీజ్ డేట్ ప్రకటించడంతో త్వరగా చిత్రనిర్మాణం పూర్తి చేసే పనిలో పడ్డారు.

## డిసెంబర్ 5న విడుదల చేయాలని నిర్ణయం

# వార్-2లో మరో స్టార్ షారూఖ్ అంటూ..వార్తలు




మంచి కథ అయితే చాలు ఏ భాష సినిమాపైనా ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. దానికి తగట్టే హీరోలు కూడా కథలు, కాంబినేషన్‌లు ఎంపిక చేసుకుంటున్నారు. మల్టీస్టారర్‌కు కొత్త డెఫినేషన్ ఇస్తున్నారు. టాలీవుడ్ హీరో బాలీవుడ్ స్టార్‌తో కలిసి సినిమా చేయడం, దానికి పాన్ ఇండియా ఇమేజ్ రావడం ఇప్పుడు సర్వసాధారణమైపోయింది. మల్టీస్టారర్స్‌లో కూడా కొన్ని కాంబోలు అబ్బా ఏం కాంబినేషన్‌రా అనిపిస్తాయి. టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా అవుతుంటాయి. అలాంటి కలయికే ఎన్టీఆర్(ఔబిస) – హృతిక్ రోషన్ ఊసతిబిరతీ ఖీనీబరజీని). వీరిద్దరూ కలిసి 'వార్ 2'లో కలిసి నటిస్తున్న సంగతి తెలిసిందే. 'దేవర' తరవాత ఈ సినిమా కోసం కాల్షీట్లు కేటాయించాడు తారక్. కొన్నాళ్ల క్రితం 'వార్–2'కి సంబంధించిన కొంత చిత్రీకరణ జరిగింది. ఇప్పుడు మరో షెడ్యూల్ మొదలైంది. ఎన్టీఆర్, హృతిక్ లపై యాక్షన్ దృశ్యాలతోపాటు ఓ పాటను తెరకెక్కించనున్నారని సమాచారం. అయితే ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించి మరో వార్త నెట్టింట వైరల్ అవుతోంది. ఈ సినిమాలో షారుక్ ఖాన్ కూడా నటించబోతున్నాడని ముంబై మీడియా చెబుతున్నాయి. ఇందులో షారుఖ్ ఓ యాక్షన్ ఎపిసోడ్ లో కనిపిస్తారని, 'పఠాన్' సినిమాలో కనిపించిన లుక్‌లో ఉంటారని టాక్. అంతేకాదు.. ఎన్టీఆర్, హృతిక్, షారుఖ్ ఈ ముగ్గురూ ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తారని తెలుస్తోంది. అదే నిజమైతే థియేటర్లో అభిమానులకు పూనకాలే. షారుక్‌కు గెస్ట్ రోల్ లో ఎంట్రీ ఇవ్వడం, తన అభిమానుల్ని అలరించడం బాగా సరదా. అందులో భాగంగానే ఈ గెస్ట్ రోల్ కు 'ఓకే' చేశాడని తెలుస్తోంది. ఆయన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం వచ్చే యేడాది ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.




## గంగమ్మ జాతర హైలెట్ అవుతుంది

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ చిత్రం 'పుష్ప ది రూల్'. పుష్ప సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. పుష్ప నిర్మాత మైత్రీ మూవీ మేకర్స్ అధినేత రవిశంకర్ మాట్లాడుతూ.. సినిమాకు సంబంధించిన పలు విషయాలను పంచుకున్నాడు. అల్లు అర్జున్ ఈ సినిమా కోసం గత 2 ఏండ్ల నుంచి పగలు రాత్రి అని తేడా లేకుండా ఎంతో కష్టపడి పని చేశాడు. అల్లు అర్జున్ కెరీర్‌లోనే ఇది బెస్ట్ మూవీ అవుతుంది. ఇది కచ్చితంగా బ్లాక్ బస్టర్ అవుతుందనే నమ్మకం ఉంది. అలాగే ఈ సినిమాలో గంగమ్మ జాతర ఎపిసోడ్ దాదాపు 35 రోజుల పాటు జరిగింది. ఈ మూవీలోనే బెస్ట్ మాస్టర్ పీస్ ఎపిసోడ్ అవుతుంది. అలాగే పుష్ప 2 షూటింగ్ ఐటెం సాంగ్‌తో సహా నవంబర్ 5వ తారీఖుకి పూర్తవుతుంది. ఆ నమ్మకంతోనే మొదట ప్రకటించినదానికంటే ఒకరోజు ముందుగా డిసెంబర్ 5 రిలీజ్ అని ప్రకటించాం అంటూ నిర్మాత తెలిపాడు.



## ఓ సందేశం ఇవ్వాలన్నదే మా తపన

అందుకే మా చిత్రానికి టాక్సిస్ అని పెట్టాం: యశ్

యశ్ హీరోగా మలయాళ దర్శకురాలు గీతూమోహన్ దాస్ 'టాక్సిక్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనేది దీని ట్యాగ్ లైన్. ఇటీవలే దీని షూటింగ్ ప్రారంభమైంది. తాజాగా ఓ మీడియా ఇంటర్వ్యూలో యశ్ మాట్లాడుతూ.. ఈ సినిమాకు 'టాక్సిక్' అనే టైటిల్‌ను తనే సూచించినట్లు చెప్పారు. ఆ టైటిల్ పెట్టడానికి గల కారణాన్ని వివరించారు. పరిశ్రమలో ఇప్పటివరకు పిల్లల కోసం చాలా కథలు తెరకెక్కాయి. కానీ మేము ఈ సినిమాతో పెద్దలకు సందేశం ఇవ్వాలని నిర్ణయించు కున్నాం. అందుకే 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనే ట్యాగ్‌లైన్ పెట్టాం. ప్రస్తుతం మనలో చాలామంది గందరగోళ పరిస్థితుల్లో ఉన్నాం. 'టాక్సిక్' అనే పదాన్ని ఎన్నో సందర్భాల్లో ఉపయోగిస్తాం. మనమందరం కూడా విషపూరిత పరిస్థితుల్లో జీవిస్తున్నాం అందుకే ఈ టైటిల్, ట్యాగ్‌లైన్ చాలా సందర్భోచితంగా అనిపించాయి. కథ వినగానే టైటిల్ సూచించా అని యశ్ చెప్పారు. దర్శకురాలు గీతూమోహన్ దాస్ గురించి యశ్ మాట్లాడుతూ.. ఆమెకు మాస్ పల్స్ తెలుసన్నారు. గతంలో ఆమె ఎలాంటి సినిమాలు చేశారు.. వాటి ఫలితమేంటి? అన్నది కాకుండా ప్రస్తుతం ఏం కథ చెప్పాలనుకుం టున్నారనేది మాత్రమే చూసినట్లు చెప్పారు. ఆమెకు సినిమా అంటే ప్యాషనని.. ఈ చిత్రంలో మహిళా పాత్రలు చాలా ఉన్నాయని వెల్లడించారు. ఆ హీరోయిన్ల వివరాలు త్వరలోనే ప్రకటిస్తామన్నారు. యశ్ 19వ చిత్రంగా 'టాక్సిక్' తెరకెక్కుతుంది. వచ్చే ఏడాది ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. 'కేజీఎఫ్' సిరీస్ విజయాల తర్వాత యశ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో దీనిపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలీవుడ్ నటి తారా సుతారియా ఇందులో భాగమయ్యారంటూ జరిగిన ప్రచారాన్ని తాజాగా ఆమె ఖండించారు. కథానాయికలుగా నలుగురు హీరోయిన్ల పేర్లు తెరపైకి వచ్చాయి. మొదట సాయిపల్లవి పేరు బయటకురాగా.. ఆ తర్వాత కరీనాకపూర్, శ్రుతిహాసన్, కియారా అద్వాణీల పేర్లు వైరలయ్యాయి. ఈవిషయంలో అధికారిక ప్రకటన కోసం అందరూ ఎదురుచూస్తున్నారు.

# అనుకోకుండా వచ్చి.. అగ్ర నటుడిని అయ్యా

## చిత్ర పరిశ్రమకు ఎంట్రీపై సూర్య వెల్లడి



భాషతో సంబంధం లేకుండా అభిమానులను సొంతం చేసుకున్నారు హీరో సూర్య. ఆయన సినిమా వస్తుందంటే కోలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లోనూ సందడి నెలకొంటుంది. ఈ స్టార్ హీరో చిత్ర పరిశ్రమ ఎంట్రీకి సంబంధించి గల కారణాన్ని వివరించారు. తన తల్లి తీసుకున్న బ్యాంక్‌లోన్ తీర్చాలని పరిశ్రమకు వచ్చినట్లు వెల్లడించారు. చదువు అయిపోగానే ఓ గార్మెంట్ కంపెనీలో ఉద్యోగంలో చేరాను. మొదట 15 రోజులకు రూ.750 ఇచ్చారు. మూడు సంవత్సరాల తర్వాత నెలకు రూ.8000 చేశారు. ఏదో ఒకరోజు సొంతంగా కంపెనీ పెట్టాలని అనుకున్నాను. ఇండస్ట్రీలోకి రావాలని ఎప్పుడూ అనుకోలేదు. ఆ సమయంలో మా నాన్నకు తెలియకుండా అమ్మ బ్యాంక్‌లో రూ.25వేలు లోన్ తీసుకున్నట్లు నాతో చెప్పింది. ఆలోన్ తీర్చడం కోసమే మణిరత్నం సినిమాలో అవకాశం రాగానే అంగీకరించా. నేను చిత్రపరిశ్రమలోకి రావాలని, నటుడిగా ఎదగాలని కలలో కూడా అనుకోలేదు. మా అమ్మకు రూ.25వేలు ఇచ్చేసి.. 'మీ లోన్ అయిపోయింది. ఇక బాధపడొద్దు' అని చెప్పేద్దామనుకున్నా.. దాని కోసం నా కెరీర్ ప్రారంభించా.. ఇప్పుడు సూర్యగా ఇంతమంది అభిమానులను సొంతం చేసుకున్నా అని సూర్య చెప్పారు. 1997లో విడుదలైన ఓ నెర్రుక్కు నెర్ అనే తమిళ సినిమా ద్వారా సూర్య ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. వసంత్ దర్శకత్వం వహించిన ఆ సినిమాను మణిరత్నం నిర్మించారు. ఇందులో విజయ్ హీరోగా నటించగా సూర్య కీలకపాత్రలో కనిపించారు. ఈ చిత్రం తర్వాత సూర్య వరుస అవకాశాలు అందుకొని స్టార్‌గా ఎదిగారు. ప్రస్తుతం సూర్య నటించిన 'కంగువా' విడుదలకు సిద్ధంగా ఉంది. శివ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం నవంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల ఈ చిత్రం గురించి సూర్య మాట్లాడుతూ.. 'కంగువా' స్క్రిప్టును డైరెక్టర్ శివ చెప్పినప్పుడే నేను కొత్త ప్రపంచంలోకి అడుగు పెట్టబోతున్నా అని అనిపించింది. లార్జర్ దేన్ లైఫ్ 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్', 'కల్కి 2898 ఏడీ'లాంటి సినిమాలు ఇప్పటికే చూశాం. ఆ విషయంలో కోలీవుడ్‌లో 'కంగువా'తో మేం తొలి అడుగేశాం అనుకుంటున్నా. తమిళ్‌లో ఇప్పటివరకూ ఇలాంటి సినిమా రాలేదు' అని తెలిపారు.

## బాలకృష్ణ అన్‌స్టాపబుల్‌లో సూర్య ఎంట్రీ




ప్రముఖ తెలుగు ఓటీటీ వేదిక ఆహాలో వచ్చే అన్‌స్టాపబుల్ షో మళ్లీ వస్తున్న విషయం తెలిసిందే. బాలకృష్ణ హోస్ట్‌గా చేసే ఈ షో ఇప్పటికే మూడు సీజన్‌లను సక్సెస్‌ఫుల్‌గా కంప్లీట్ చేసుకోని తాజాగా నాలుగో సీజన్‌కు రెడీ అవుతుంది. ఈ సందర్భంగా ఇప్పటికే నాలుగో సీజన్ ఫస్ట్ ఎపిసోడ్‌కు సంబంధించిన ప్రోమోను తాజాగా మేకర్స్ విడుదల చేశారు. ఇక ఫస్ట్ ఎపిసోడ్‌లో చీఫ్ గెస్ట్‌గా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు హాజరుకాబోతున్నారు. ఇందుకు సంబంధించిన ఎపిసోడ్ అక్టోబర్ 25న స్ట్రీమింగ్ కాబోతుంది.

అయితే రెండో ఎపిసోడ్‌కు సంబంధించి తాజా అప్‌డేట్ వచ్చింది. రెండో ఎపిసోడ్‌లో ముఖ్య అతిథిగా తమిళ నటుడు సూర్య హాజరుకాబోతున్నట్లు తెలుస్తుంది. సూర్య అన్‌స్టాపబుల్ షోకు అటెండ్ అవుతున్న వీడియోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. సూర్య కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం కంగువ. ఈ సినిమాకు శివ దర్శకత్వం వహిస్తుండగా.. దిశా పటాని హీరోయిన్‌గా నటిస్తుంది. బాబి డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. అయితే ఈ సినిమా నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా అన్‌స్టాపబుల్ షోకి వస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే నార్త్‌లో ప్రమోషన్స్ కంప్లీట్ చేసుకున్న సూర్య తాజాగా టాలీవుడ్‌లో ప్రమోషన్స్ మొదలుపెట్టాడు.